# కిరణ్మయి

హయగ్రీవరావ్ మెట్లు ఎక్కుతూనే వున్నాడు. ఇంకా ఎన్ని ?... ఆయాసం వచ్చేస్తోంది. ఇంకా మీదకి ... ఇంకా మీదకి ... మెట్లు ఇక మరి కనపడడం లేదు. మరొక మెట్ల వరస అల్లంత దూరాన కనపడుతోంది కాని ఈ వరస మీద నుంచి ఆ వరసమీదకు వెళ్లడం ఎలా ? ఎగిరి గంతేస్తే?

క్రిందపడితే మరేమయినా ఉందా ? సరిగా అంత ఎత్తున వున్న ఆ మెట్లమీదకి దూకడం సాధ్యమే ?

క్రిందనున్న మెట్టు ఒకటీ ఒకటీ అదృశ్యమైపోతున్నాయి. మరి తనెలా నుంచున్నాడు.

ఇక దూకెయ్యక తప్పదు. చెంగున గెంతాడు. కాని అవతల వరస మెట్లు దూరంగా జరిగిపోయాయి.

అతను క్రిందపడిపోతున్నాడు. మీదకి విసరిన రాయిలా దబ్బున కాదు దూదిపింజలా గాలివాటానికి ఎగిరి కొట్టుకుపోతున్నాడు.

చటుక్కున తెలివి వచ్చింది. ఒళ్లంతా చెమట ... దాహం.

కిరణ్మయి ఏదీ ?

గుండె దడదడా కొట్టుకుంటోంది. టేబిల్ సొరుగు తీసి చూశాడు. చీటీ ఏదీలేదు.

ఎక్కడికి వెళ్లి వుంటుంది ? గోడ గడియారం ఐదుగంటలు చూపిస్తోంది. మసక మసకగా వుంది బయట.

పక్కగదిలో ముసలాళ్లిద్దరూ మంచి నిద్రలో ఉన్నట్టున్నారు.

బాత్‌రూమ్‌లో దీపం వెలుగుతోంది. కాని తలుపు తెరిచే వుంది.

అంత ఉదయాన్నే బయటికి వెళ్ళాల్సిన అవసరం ఏమొచ్చి వుంటుంది.

''అమ్మా ! '' తలుపు దగ్గర నిలబడి పిలిచాడు.

'' ఆఁ! ... ఏంరా అబ్బాయ్ ! ఇంత పెందరాడే లేచావ్ ...

''కోడలు ఏం చేస్తోంది ? '' యధాలాపంగా అడిగింది కాంతమ్మ.

'' కిరణ్మయి ఎక్కడికి వెళ్లి వుంటుంది? ''

'' వెళ్లడమా ? ... పూలు కోయడానికేమో !''

గబగబా మెట్లు దిగి నందివర్ధనం చెట్టూ, తులసిమొక్కా చుట్టూ తిరిగి చూసి ఆయాసపడుతూ మెట్లెక్కివచ్చింది కాంతమ్మ.

'' అత్తయ్యగారు దేవతలాంటి మనిషి ...'' తను చెప్పగా మరెవరికి తెలియకుండా కోడలు దాని తల్లికి రాసిన ఉత్తరంలోని మాటలు నెమరువేసుకుంది కాని కాంతమ్మకి చిరు చెమటలు పట్టసాగాయి.

రగిలే పర్వతాలని గుండెల్లో ఇముడ్చుకోవడం స్వభావంగా మారిపోయిన ఈ రోజెందుకో గుండె పీచు పీచుమంటోంది.

రావ్‌జీ ముఖం ఎర్రగా వాచిపోయింది. తేనె తుట్ట దగ్గర తేనె టీగలు ఝుమ్మని రేగి

'' మరి బయటకు వెళ్లినవాళ్లు ...? ''

'' రాజ్యలక్ష్మి... ప్రమీల... మేరీ .... ''

'' వాళ్లన్నయ్య కోసం చూస్తున్న అమ్మాయి ... ?''

'' మేరీ !''

'' అలాగా !''

కమలాకర్‌కు మీదకు వెళ్లి నిద్ర పోవాలనిపించలేదు... జరగకూడదని జరగకుండానే జాగ్రత్తపడడం మంచిది. చెప్పులు తొడుక్కుని లేచాడు కమలాకర్.

– '' రాజ్యలక్ష్మి!''

చటుక్కున అబ్బాయి చెయ్యి విదిలించుకుని దూరంగా జరిగి నుంచుంది అమ్మాయి.

'' ఈ అమ్మాయి పేరు ప్రమీల ... మీరు ఎవరిని చూసి ఎవరనుకున్నారు !'' అబ్బాయి బుసకొట్టాడు.

'' రాజ్యలక్ష్మి అటు వెళ్లిందండీ !'' ప్రమీల అంది.

ఆ అమ్మాయి చొరవకీ ధైర్యానికి కమలాకర్ ఆశ్చర్యపోయాడు.

'' నీ పేరు బాబూ !''

'' మైండ్ యువర్ బిజినెస్ ! అర్ధరాత్రి వేళ నా పేరు కావాల్సిరావడం చిత్రం ! ఏం రాజీ! '' మళ్లీ ఆ అమ్మాయి చెయ్యి తన చేతిలోకి తీసుకున్నాడు అబ్బాయి.

'' ఏయ్ ! ... '' రాజ్యలక్ష్మి అబ్బాయిని అందంగా వారిస్తూ ఉంటే కమలాకర్ మరో కోచ్ లోకి నడిచాడు తూలుతూ.

– లావెట్రీ దగ్గర మంచి పసందయిన ఘట్టంలో ఉన్నారు రెండవ జంట. మొదటి జంట కంటే ఫాస్ట్‌గా ఉంది వ్యవహారం.

కమలాకర్ గొంతు సవరించుకున్నా ఇద్దరూ వేరయ్యే స్థితిలో లేరు.

రైలు మంచి జోరుగా పోతోంది. ఎవరి బెర్త్ మీద వాళ్లు హాయిగా నిద్ర పోతున్నారు.

– ప్రయాణం ప్రారంభమై సొంతం ఆరుగంటలు కాలేదు... అప్పుడే ఇద్దరమ్మాయిలు ప్రేమాయణం ప్రారంభం చేశారు. రైల్లో..... ఇంత ఇదిగా ...

దీనికి కారణం ....

బందిఖానాలోంచి – విశృంఖలమైన విశాల ప్రపంచంలోకి – ఆంక్షలులేక సర్వస్వతంత్రంగా రావడమేనా ?

'' రాజ్యలక్ష్మీ ! ''

'' ఎవరూ ?'' అతని మెడచుట్టూ వేసిన చేతులు తియ్యకుండానే వచ్చింది జవాబు.

'' నేనమ్మా '' కమలాకర్ ఉద్వేగంగా అన్నాడు.

'' ఎవరండీ మీరు ? మాతో మీకేంపని ? మీకు సిగ్గులేదూ ? మగాళ్లు కదా ! ఇలా మేం ఉన్నప్పుడు పలకరించడం మనిషి లక్షణమే ! చదువుకున్నవాళ్లేమో కదూ !''

ఆ అమ్మాయి ఛడామడా అనేసింది.

'' సారీ డియర్ !'' ఆ అబ్బాయి చేతులు విడిపించుకున్నాడు.

“ ఉండు విజయ్ ! ఇదెక్కడి గోల ... కలవక కలవక కలిశాం ... ఇదెక్కడి సొద !”

-- అవాక్కయిపోయిన కమలాకర్ తలదించుకుని తన సీటులోకి వచ్చాడు.

చందమామవంక ఆ అమ్మాయి కన్నార్పకుండా చూస్తోంది.

“ చూడమ్మాయ్ నీ అన్నలాంటి వాడిని ... నీ స్నేహితులిద్దరికీ ఆ అబ్బాయిల్ని ఎన్నాళ్లనుంచి తెలుసు ?”

“ నన్నడుగుతారేం ? వాళ్లు పొమ్మన్నారా ? మీ పని మీరు చూసుకోండి ! ఈ వెన్నెల రేపు వుండదు.

కమలాకర్ ఖంగుతిన్నాడు.

-- ఉదయం కాజీపేటలో తెలివి వచ్చింది. కింద ముగ్గురమ్మాయిలే ఉన్నారు.

-- ఇది ఇలా జరుగుతుందనే నేమో సుశీల ఎవరినీ తోడు పంపలేదు.

ఎవరికి ఎవరు కాపలా ?

సుశీల ఏమనుకుంటోందో ? ఆమె కూడా వెన్నెలకోసమే ఆలోచిస్తోందా ?

కమలాకర్ మళ్లీ కళ్లు మూసుకున్నాడు.

**యువ**

ఏప్రిల్ 87.